76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

మీరు తప్పకుండా.. తల్లిదండ్రులవుతారు
సంతానరాహిత్యంతో బాధపడుతున్న కుటుంబాల్లో పసిపిల్లల చిరునవ్వులు చిందించిన నక్షెన్ఫుల్ డాక్టర్
Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI B.A.M.S
ఆంధ్రప్రదేశ్‌లో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ వైద్యులు
Ph : 90329 90138,93939 90138
e mail:dr.d.vishwanath@gmail.com

# RAJADHANI VARTALU



కర్నూలుకు సీఎం జగన్..

వార్త 2 లో

అమరావతి సంపుటి : 5 సంచిక : 18 పేజీలు 4 వెల: రూ. 2.00
Amaravati Volume : 5 Issue : 18 Pages 4 Rate : 2.00
ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక
ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY
సోమవారం 17 - ఆదివారం 23 ఫిబ్రవరి, 2020
Monday 17- Sunday 23 February, 2020

## 'చంద్రబాబు శిక్షణ అలా ఉంటుంది'



**రాజధాని వార్తలు, అమరావతి :** చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆయన వద్ద శిక్షణ తీసుకున్న కొందరు దోపిడీదారులు ఇతరులపై నిందలు మోపుతూ, మరోవైపు నీతి సూక్తులు వల్లిస్తున్నారని విమర్శించారు. 'దొంగలను చూసి మొరగాల్సిన కుక్కలు

- మిగతా 2 లో

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్‌కు కేబినెట్ హోదా



**రాజధాని వార్తలు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా నియమితులైన దేవిరెడ్డి శ్రీనాథ్‌కు ప్రభుత్వం కేబినెట్ హెూదా కల్పించింది. సీనియర్ పాత్రికేయుడైన దేవిరెడ్డి శ్రీనాథ్‌ను ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం గత ఏడాది నవంబరు 8న ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఆయనకు కేబినెట్ హెూదా కల్పిస్తూ సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ జీఓ జారీ చేశారు. నవంబర్ 21న ప్రెస్ అకాడమీ

- మిగతా 2 లో

# ఐటీ, నైపుణ్యాభివృద్ధిపై సీఎం కీలక నిర్ణయాలు

- ఐటీ, నైపుణ్యాభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష
- రాష్ట్రంలో కొత్తగా 30 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు : సీఎం వైఎస్ జగన్




**రాజధాని వార్తలు, అమరావతి :** ఐటీ, నైపుణ్యాభివృద్ధిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్షించారు. నైపుణ్య వికాస కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పారిశ్రామిక రంగానికి ఊతమిచ్చేలా అత్యుత్తమ స్థాయిలో.. నైపుణ్యాభివృద్ధి కోసం కొత్తగా 30 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలిపారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక కేంద్రం చొప్పున 25 కేంద్రాలు, నాలుగు ట్రిపుల్ ఐటీలకు అనుబంధంగా ఒక్కొక్కటి, పులివెందుల జేఎన్టీయూకు అనుబంధంగా మరో కేంద్రం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వీటి పర్యవేక్షణకు ఒక కేంద్రీకృత వ్యవస్థ ఏర్పాటు చేసి, దానిని భవిష్యత్‌లో విస్తరించాలని సీఎం చెప్పారు.

విశాఖలో ఐటీ రంగానికి సంబంధించిన హై ఎండ్? స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. దీనికి అనుబంధంగా సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మరో 2 సంస్థల్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంజినీరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు వీటిల్లో ప్రవేశం కల్పించి వారిని మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని ఆయన స్పష్టం చేశారు. వీటికి సంబంధించి 45 రోజుల్లోగా భూముల గుర్తింపు, ఆర్థిక వనరుల సమీకరణ పూర్తి కావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో.. పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా మధుసూదన్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



విజయవాడలో ఎన్‌ఆర్‌సి, సిఎఎ, ఎన్‌పిఆర్‌లకు వ్యతిరేకిస్తూ ప్రసంగించనున్న ఎఐయంఐయం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసి



ఇటీవల రాజధాని వార్తలు ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న శారదా పీఠం పీఠాధిపతి 'శ్రీశ్రీశ్రీ స్వరూపనదేంద్ర సర్వసతి మహాస్వామి'. చిత్రంలో వియంఆర్‌డిఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, చింతలూరు ఆయుర్వేద వైద్య నిపుణులు డా. డి. విశ్వనాథ్ తదితరులు.

## రాజధాని వార్తలు పత్రిక త్వరలో విశాఖలో...

## ప్రజా సేవలో...

### వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం,వియస్సార్ చారిటబుల్ ట్రస్ట్



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న విఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి



వైఎస్ఆర్ బహుజన సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లెపు వీరరాఘవయ్య

**రాజధాని వార్తలు, విజయవాడ :** ఇటీవల విజయవాడలో జరిగిన ఆర్య,వైశ్య ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సంలో వై.యస్.ఆర్. బహుజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు వి.వీర రాఘవయ్య, రాజధాని వార్తలు ఎడిటర్ హుస్సేన్ ఖాన్‌తో తాము చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి న్యాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికి ముఖ్యంగా బహుజనులకు చేరవేసేందుకు 5 వేల మందితో వైఎస్ఆర్ యువసేనను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. **ఇటీవలె వైఎస్ఆర్ ఏపీ బహుజన సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారులుగా నియమితులైన విశాఖకు చెందిన విఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పలు సేవా కార్యక్రమాలను సంయుక్తంగా చేస్తున్నామన్నారు.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రజలకు ఒక వారధిలా ఉండాలని తాము ఈ సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం చేపట్టిన నవరత్నాలైర అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, పేదలందరికీ ఇళ్ళు, పెన్షన్లు, వై.యస్.ఆర్ చేయూత, వై.యస్.ఆర్ రైతు బరోసా, జలయజ్ఞం, సంపూర్ణ మద్యనిషేధం పథకాలను ప్రజలకు అందేటట్లు కృషిచేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలలో నమోదు చేసుకునే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఆ దిశగా రాష్ట్ర వ్యాప్తంగా తమ సంఘానికి ప్రతినిధులను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఇటీవలనే వై.యస్.ఆర్. బహుజన సంఘం యువజన అధ్యక్షునిగా యం. రాం కుమార్ రెడ్డిని నియమించుకున్నామన్నారు. రాష్ట్రంలో అణగారిన వర్గ ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను చేరవేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా మేకపాటి శ్రీనివాస్ రెడ్డి ఛైర్మన్‌గా సేవలందిస్తున్న వియస్సార్ చారిటబుల్ ట్రస్ట్, వై.యస్.ఆర్. బహుజన సంక్షేమ సంఘం సంయుక్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ముఖ్యంగా ఉచిత వైద్యశిబిరాలు, స్కూలు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## క్షేత్రస్థాయిలో పర్యటన- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని)





**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** ఆదివారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని) విశాఖపట్నం వచ్చిన సందర్భంలో గౌరవ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ.ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.. అనంతరం, జిల్లాలోని వైద్య సమస్యలు, ప్రభుత్వాస్పత్రిలో ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఉన్నతాధికారులను, కె.జి.హెచ్ సూపరిండెంట్ ను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యసేవలు సక్రమంగా అందడంలేదనే అపవాదును తొలగించేలా పని చేస్తామన్నారు. సామాన్యులకు పూర్తి స్థాయిలో వైద్యమందే విధంగా వైద్య రంగాన్ని ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. అలాగే పాడేరు మెడికల్ కళాశాల కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఎ నాగిరెడ్డి, వి.ఎం.ఆర్.డి.ఎ ఛైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస రావు జిల్లా వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**- కె.రామ అచ్యుత్**

## ప్రజల దృష్టి మళ్లించేందుకే పవన్ అమరావతి పర్యటన

మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి



**రాజధాని వార్తలు, విజయవాడ :** పచ్చమీడియా రోజురోజుకు దిగజారిపోతుందని వైఎస్సార్‌సీపీ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. మీడియాతో మాట్లాడుతూ.. ఐటీ దాడుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే పవన్‌కల్యాణ్ రాజధానిలో పర్యటించారని విమర్శించారు. రెండు వేల కోట్లు అక్రమ లావాదేవీలు జరిగాయని సీబీడీటీ అధికారులు స్పష్టంగా ప్రెస్ నోట్‌లో చెప్పారని తెలిపారు. శ్రీనివాస్ ఇంటిపై జరిగిన ఐటీ దాడుల్లో చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ అడ్డంగా దొరికిపోయారన్నారు. సీబీడీటీ ప్రాథమిక విచారణ లోనే రెండు వేల కోట్ల అక్రమ వ్యవహారం జరిగితే ఇక పూర్తిస్థాయిలో విచారణ జరిగితే చంద్రబాబుకు సంబంధించిన వేల కోట్ల అక్రమ సంపాదన బయట పడుతుందన్నారు. ('మౌనంగా ఉంటే నేరాన్ని అంగీకరించినట్లేగా')'తన మాజీ పీఎస్ ఇంటిపై ఐటీ దాడులు జరిగితే చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారు ? లోకేష్ బినామీ రాకేష్ కంపెనీలపై ఐటీ దాడులు జరిగితే లోకేష్ ఎందుకు నోరు మెదపడం లేదు. తన కొడుకు కంపెనీలపై ఐటీ దాడులు జరిగితే మాజీ మంత్రి పుల్లారావు ఎందుకు నోరు విప్పడం లేదు. ఇప్పటికీ పవన్‌కల్యాణ్, సీపీఐ రామకృష్ణ, నారాయణలు ఎందుకు మాట్లాడటం లేదు. టీడీపీ నేతలు, పచ్చమీడియా ఎందుకు గొంతులు చించుకుంటుందని' ఆర్కే ప్రశ్నించారు.

**- కె. స్వామి**

రాజధాని వార్తలు కలం

# ఒప్పుకున్నట్లేనా ?

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రెండు దశాబ్దాలపాటు పీఏగా సేవలందించిన పెండ్యాల శ్రీనివాస్ రూ. 2000 కోట్ల మేరకు అక్రమ లావాదేవీలకు పాల్పడ్డారని వెలువడిన వార్తలపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఆదివారం మంగళగిరిలో తన పార్టీ కార్యాలయంలో చేసిన వ్యాఖ్యలు కల్లోలం రేపుతున్నాయి. ప్రజలు ఓటుకు డబ్బు తీసుకుని ప్రశ్నించే హక్కు కోల్పోయారని ఆయన చెప్పడం ద్వారా శ్రీనివాస్ అక్రమలావాదేవీలకు పాల్పడ్డారని ఒప్పుకున్నట్లయ్యింది. అన్యాయం, అక్రమాలపై ప్రశ్నిస్తానని రాజకీయ పార్టీ పెట్టిన పవన్ కల్యాణ్ పై విధంగా వ్యాఖ్యానించడం రానున్న రోజుల్లో ఆయనను మరింత ఇబ్బంది పెడుతుందనడంలో సందేహం లేదు.

వాస్తవానికి ఏ పార్టీలు మద్యం, డబ్బు, కులం లేకుండా విజయం సాధించడం సాధ్యం కాని మాట నిజమే అయినప్పటికీ రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆయా రాజకీయపార్టీలు డబ్బులు పంచవు. పేదసాద మహిళలకు చీరలు లేదా డబ్బులు పంచుతూ, పేద కార్మికులకు సారా పంచుతారు. కాలనీలు, ఉద్యోగులు, మధ్యతరగతి, వ్యాపారవర్గాలు, విద్యావంతులు ఉన్న ప్రాంతాల్లో ఏ రాజకీయ పార్టీలు నోట్లు, మద్యం పంచవు. ఇది తెలియకుండా ప్రజలందరినీ ఒకే గాట కట్టడం ఆయన కడుపుమంటను చూపుతుందే తప్ప ఆయనలోని నైతికతను చూపడం లేదు. ఇష్టపడిన రాజకీయ నాయకుడిపై ఒకలా.. ఇష్టంలేని వారిపై మరోలా మాట్లాడటానికి పవన్ ఇంతకు ముందుకూడా మొహమాట పడని విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిందే.. అందుకే ఆయనను రెండు చోట్లా ఓడించారని చెప్పుకోవచ్చు. అయితే భీమవరంలో ఆయనను గెలిపించడానికి జనసేన పార్టీ రూ.35 కోట్లు ఖర్చుపెట్టిందని స్థానికులు చెబుతుండగా, అధికార పార్టీ రూ.50 కోట్లు ఖర్చుపెట్టిందని ఆరోపిస్తోంది. ఓటుకు రూ2వేల నోటు తీసుకున్న పేదసాదలకు చంద్రబాబును ప్రశ్నించే హక్కులేకపోయినా, పరిపాలనలో ఏదైన తేడా జరిగితే ప్రశ్నిస్తానన్న పవన్ పారిపోవడం సామాన్యులకు అంతుచిక్కడం లేదు. దీంతో అధికార పార్టీ అంటున్నట్లుగా చంద్రబాబు వద్ద ప్యాకేజీ వల్లే ఇలాంటి పదాలు వల్లెవేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. ఓటుకు రూ.2వేలు తీసుకునే స్థాయికి దిగజార్చిన రాజకీయాలను, ఆయా నేతలను నిందించాల్సింది పోయి సామాన్యులపై అస్త్రాలు సంధించడమేమిటని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.


మొదటి నుంచి పవన్ కల్యాణ్‌కు సంయమనం చాలా తక్కువ. రాజకీయ పరిణితి లేదు. ఇబ్బందికర పరిస్థితుల్లో ఓర్పుగా వ్యవహరించడం ఆయనకు చేతకాదు. అయితే ఊగిపోవడం, లేదంటే ప్రజలను కించపరచడంలో ఆయనకు ఆయనే సాటి. ఆయన తన పంథాను మార్చుకుంటారని, ప్రజలకు మరింత చేరువవుతారన్న నమ్మకం ప్రజల్లో కూడా లేదు. రోజురోజుకు ఆయన గ్రాఫ్ పడిపోయే విధంగా ప్రవర్తించడం ఆయనకే చెల్లింది.

ఏది ఏమైనా నిరంతరం ప్రజల వెన్నంటి ఉంటూ, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే ప్రక్రియను చేపట్టాల్సిన రాజకీయ నాయకులు వారినే నిందించి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి ప్రజల మద్దతును ఎలా సంపాదిస్తారో కాలం చెప్పాల్సిందే..

## అమెరికా అధ్యక్షుడి కోసం

# అట్టహాసంగా ఏర్పాట్లు



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ఎక్కడా రాజీ పడట్లేదు. ఫిబ్రవరి 24న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సతీమణి మెలానియాతో కలిసి ఇండియా వస్తున్న విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈనెల 24,25ల్లో వారు ఇక్కడ ఉండేందుకు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మోడీ అమెరికా వెళ్లినప్పుడు హౌడీ మోదీ అనే నినాదం ఇచ్చినట్లే... ఈసారి కెమ్ ఛో ట్రంప్ డైలాగ్ వినిపిస్తోంది. అంటే ఎలా ఉన్నారు ట్రంప్ అని అర్థం. గుజరాత్ అహ్మదాబాద్‌లో కొత్తగా నిర్మించిన... ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం మోతేరాలో ప్రధాని మోదీ, ట్రంప్ ప్రసంగిస్తారు. 1.25 లక్షవ మంది కూర్చునే వీలుండే ఈ స్టేడియంను రూ.800 కోట్లతో నిర్మించారు. అలాగే సెక్యూరిటీ కోసం జాతీయ భద్రతా దళం ఎన్ఎస్‌జీ స్నైపర్ బలగాలు రెడీగా ఉంటాయి. మొత్తం 10,000 మంది పోలీసులు పహారా కాయబోతున్నారు. ప్రముఖుల భద్రత కోసం స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఎస్‌జీఎస్, భారత నిఘా వర్గాలు, అమెరికా సీక్రెట్ సర్వీస్ కలిసి పనిచేయబోతున్నాయి.

అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ట్రంప్ దంపతులు భారత్‌లో అడుగు పెడతారు. అక్కడ మన బలగాలు గౌరవ వందనం చేస్తాయి. ఆ తర్వాత ట్రంప్ దంపతులు, అమెరికా ప్రతినిధుల బ ృందం సబర్మతి ఆశ్రమానికి వెళ్తారు. అక్కడి నుంచీ ఇందిరా గాంధీ బ్రిడ్జి పై నుంచీ మోతెరా చేరుకుని (మొతేరా స్టేడియం తర్వాత వచ్చే మురికివాడ చుట్టూ రాష్ట్ర ప్రభుత్వం గోడ కట్టింది.) అక్కడి స్టేడియంను ట్రంప్ ప్రారంభిస్తారు. మొత్తం 22 కిలోమీటర్ల రోడ్‌షో ఉంటుంది. దారి పొడుగునా 50 వేల మంది స్వాగతం పలకనున్నారు. అలాగే ఆయా రాష్ట్రాల ప్రజలు తమ సంప్రదాయ వస్త్రాలు, ఆహార్యాల్లో కనిపించబోతున్నారు. ఈ రూట్‌లో ఎన్ఎస్‌జీ స్నైపర్ యూనిట్లు మోహరిస్తాయి. అదే సమయంలో అహ్మదాబాద్ పోలీసులు పర్యవేక్షిస్తారు. 25 మంది ఐపీఎస్ అధికారులు, 65 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 200 మంది ఎస్పీలు, 800 మంది ఎస్సైలు, 10 వేల మంది పోలీసు సిబ్బంది రోడ్ షో, ఇతర భద్రతా ఏర్పాట్లు చూసుకుంటారు. ఇప్పటికే బాంబు స్క్వాడ్‌లు, స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఎస్పీజీ తమ పని ప్రారంభించాయి. భద్రతలో భాగంగా స్టేడియం చుట్టూ ఒకటిన్నర కిలోమీటర్ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. అహ్మదాబాద్‌లోని హోటళ్లకు వచ్చే వారి వివరాలను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో చెక్ చేస్తున్నారు.

**ట్రంప్ ఫస్ట్, మోడీ సెకండ్ :**

సోషల్ మీడియాలో భాగమైన ఫేస్‌బుక్ తనకు మొదటి స్థానం, మోడీకి రెండో స్థానం ఇచ్చిందని ట్రంప్ అన్నారు. ప్రస్తుతం ఫేస్‌బుక్‌లో మోదీకి 4.4 కోట్ల మంది ఫాలోయర్లు ఉన్నారు. ట్రంప్‌కి 2.75 కోట్ల మంది ఉన్నారు. ఈ రకంగా చూస్తే, మోడీ మొదటిస్థానంలో ఉండాలి. ఐతే... ప్రముఖులకు ఇచ్చే ప్రాధాన్యం దృష్ట్యా ఫేస్‌బుక్ ట్రంప్‌కి మొదటిస్థానం ఇచ్చింది. భారత్ రావడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ట్రంప్ తెలిపారు.

– ఖాన్

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్‌కు కేబినెట్ హోదా

(మొదటిపేజీ తరువాయి)

చైర్మన్‌గా దేవిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. జర్నలిజం వృత్తిలో అపార అనుభవం ఉన్న శ్రీనాథ్ వైఎస్సార్ జిల్లా సింహాద్రిపురం మండలం కొవరంగుట్టపల్లి గ్రామ వాస్తవ్యులు. ఆంధ్రప్రభ ద్వారా 1978లో జర్నలిజం వృత్తిలో చేరిన శ్రీనాథ్ దాదాపు నాలుగు దశాబ్దాల పాటు కొనసాగారు.

కడప జిల్లాలో పనిచేసినప్పుడు రాయలసీమ వెనుకబాటుకు సంబంధించి రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై 'సెవెన్ రోడ్స్ జంక్షన్' పేరుతో ఆయన రాసిన కాలమ్స్ విశేషప్రాచుర్యం పొందాయి. 1990వ దశకంలో ఆయన కొన్నేళ్లపాటు బీబీసీ రేడియోకు పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఏపీయూడబ్ల్యూజే) కడప జిల్లా అధ్యక్షుడిగా దాదాపు 24 సంవత్సరాలు పనిచేశారు. ఆ తర్వాత ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శిగా కూడా పనిచేశారు. శ్రీనాథ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహిత జర్నలిస్టు కూడా.

4.5 లక్షల వీక్షకులు సందర్శిస్తున్న రాజధాని వార్తలు పత్రికలో, వెబ్ సైట్‌లో, యూట్యూబ్ ఛానెల్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి : 9440662699

## 'చంద్రబాబు శిక్షణ అలా ఉంటుంది'

(మొదటిపేజీ తరువాయి)

తోకలు ఊపుతున్నాయి. చంద్రబాబు ట్రెయినింగ్ అలాగే ఉంటుంది. దోపిడీదారులు నిప్పు కణికల్లా బిల్డప్ ఇస్తుంటారు. అందరిపైనా వారే నిందలు మోపుతూ, చూశారా మేమొండిన పరమాన్నం ఇంకా చల్లారనే లేదని నీతి సూక్తులు వల్లిస్తుంటారు' అని ట్వీట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌పై స్టే ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించిందన్న విషయాన్ని ఎల్లోమీడియా చిన్నదిగా చేసి రాశాయని విజయసాయిరెడ్డి విమర్శించారు. డీజీపీ స్థాయి అధికారిని సస్పెండ్ చేస్తారా అని గగ్గోలు పెట్టిన చంద్రబాబు బ్యాచ్ ఇప్పుడు కిక్కురుమనడం లేదని ఎద్దేవా చేశారు. ' ఏబీవీ సస్పెన్షన్ పై స్టే ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది. డిజిపి స్థాయి అధికారిని సస్పెండ్ చేస్తారా అని గగ్గోలు పెట్టిన బాబు బ్యాచ్ కిక్కురుమనడం లేదు. ఎప్పటిలాగే ఎల్లో మీడియా తమ జాతి రత్నాన్ని వెనకేసుకొచ్చింది. స్టే దొరకలేదనే విషయాన్ని పత్రికల్లో చిన్నదిగా చేసి రాశాయి' అని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# సాంబశివరావు మృతిపై అనుమానం?

**రాజధాని వార్తలు, మంగళగిరి :** మంగళగిరి పట్టణంలో నకిలీ బంగారం తాకట్టు పెట్టి 10 లక్షల రూపాయలు నగదు తీసుకున్న వెనిగళ్ళ సాంబశివరావు అనె వ్యక్తి ఆదివారం సాయంత్రం మ ృతి చెందడంపై పలు అనుమానాలు ఉన్నట్లు మ ృతుని కుమారుడు వెనిగళ్ళ పవన్ కుమార్ మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు,

మంగళగిరి పట్టణపోలీసు స్టేషన్ సీఐ శీలం శ్రీనివాస్ రెడ్డి చెప్పిన వివరాల ప్రకారం మంగళగిరి మండలం లోని ఆత్మకూరు గ్రామానికి చెందిన వెనిగళ్ళ సాంబశివరావు గతంలో ఉద్దండి చక్రవర్తి దగ్గర బంగారాన్ని తాకట్టు పెట్టి 10 లక్షల రూపాయలు నగదు తీసుకున్నాడని అనంతరం ఆ బంగారం నకిలీ బంగారం మని ఉద్దండి చక్రవర్తి పెద్దల సమక్షంలోపంచాయితీ పెట్టినాడని అప్పటినుండి మా నాన్న వెనిగళ్ళ సాంబశివరావు కనిపించట్లేదని తాజాగా ఆదివారం ఉద్దండి చక్రవర్తి మృతుడి కుమారుడు పవన్ కుమార్ కు ఫోన్ చేసి మీ నాన్నను విజయవాడలో పట్టుకున్నామని మంగళగిరి పోలీస్ స్టేషన్ రమ్మని సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఫోన్ చేశారని అనంతరం అరగంట వ్యవదిలోనే ఫిట్స్ వచ్చాయని హాస్పిటల్ లో చేర్పించామని ఫిట్స్ రావడం వల్ల చనిపోయారని మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహం ఉందని వచ్చి చూసుకోమని తెలియజేశారని ముగ్గురు పై అనుమానం ఉందని ఉద్దండి చక్రవర్తి ,హరి మోహన్, మధు అనే వ్యక్తులు మా నాన్న ను కొట్టి చంపారని వారిని శిక్షించాలని మృతుడి కుమారుడు పవన్ కుమార్ ఫిర్యాదు చేయగా, వెనిగళ్ళ సాంబశివరావుది అనుమానాస్పద మ ృతిగా కేసు నమోదు చేసినామని , పోస్టుమార్టం రిపోర్టు దర్యాప్తుకు కీలకమైందని రిపోర్ట్ కోసం ఎదురు చూస్తున్నామని వివరించారు, రిపోర్టు వచ్చిన తరువాత దర్యాప్తు లో అన్ని విషయాలు తేలుతాయని వివరించారు.

– కె.స్వామి

# కర్నూలుకు సీఎం జగన్

**రాజధాని వార్తలు, కర్నూలు :** కర్నూలును న్యాయ రాజధానిగా ప్రకటించిన తర్వాత ఈ నెల 18న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తొలిసారిగా కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు.

– ఉదయం తొమ్మిది గంటలకు ఆయన తన నివాసం నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకు బయల్దేరుతారు

– అక్కడ నుంచి 10.30 నిమిషాలకు ఓర్వకల్ ఎయిర్ పోర్టుకు చేరుకుని హెలీకాప్టర్‌లో కర్నూలు ఎస్‌ఏసీ క్యాంపులో హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

– అనంతరం రోడ్డు మార్గంలో 11 గంటలకు ఎస్టీబీసీ గ్రౌండ్‌లో సభా వేదిక వద్దకు చేరుకుని డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు మూడో దశ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఆరోగ్యశ్రీ స్మార్ట్ హెల్త్‌కార్డులను లబ్ధిదారులకు అందజేస్తారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా సబ్ సెంటర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ప్రధాన మంత్రి వందన యోజనను అమలు చేసినందుకు జాతీయ అవార్డులు పొందిన మెడికల్ అధికారులను సత్కరించనున్నారు.

– 11.20 నిమిషాలకు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు.

–12.50 నిమిషాలకు ఎస్టీబీసీ గ్రౌండ్ నుంచి బయలుదేరి ఎస్ఏసీ క్యాంపులో హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

?1.20 నిమిషాలకు ఓర్వకల్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడ నుంచి విమానంలో 2.30 నిమిషాలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకొని సీఎం తన నివాసానికి వెళతారు.

# పింఛను కార్డులు పంపిణీ

**ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి**

**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** ఈ నెల 15వ తేదీ నుండి పించను కార్డులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ రైతు భరోసా, అమ్మ ఒడిలకు అర్హులై పెండింగులో ఉన్న కేసులను వెంటనేపరిశీలించి పరిష్కరించాలన్నారు. స్పందన, రైతు భరోసా, పేదలందరికీ ఇల్లు, కంటివెలుగు, వసతిదీవెన, విద్య దీవెన, నాడు నేడు బియ్యం కార్డులు, మొదలైన విషయాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.






అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు మంజూరు చేయాలని 17 తేదీ నాటికి విచారణ, 19 నాటికి సామాజిక తనిఖీ చేసి, 24 నాటికి తుది జాబితా తయారు చేయాలన్నారు.

అర్హులైన వారికి గృహ పట్టా మంజూరు చేయాలన్నారు. ప్రతి ఏడాది 6 లక్షల గృహాల నిర్మాణం చేస్తామన్నారు. ఉగాది తరువాత ఇంటి స్థలం లేని నిరుపేద జిల్లాలో ఉండరాదని చెప్పారు.

**జిల్లాలో లే ఔట్లను సిద్ధం చేస్తున్నాం**

విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నకలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో ఉగాది నాటికి ఇళ్ల స్థలాల పట్టాలు అందజేసేందుకు సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రికి తెలిపారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములకు, సేకరించిన ప్రభుత్వ భూములకు లేఔట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వి ఎం ఆర్ డి ఎ వారు టెండర్లను కూడా పిలిచారని తెలియజేశారు.

# 3న నిర్భయ దోషులకు ఉరి

**న్యూఢిల్లీ :** నిర్భయ దోషులకు డెత్ వారెంట్లు జారీ చేయడం ఇది మూడోసారి. దోషులకు న్యాయపరమైన అవకాశాలు పెండింగ్‌లో ఉన్నందున గతంలో జారీ అయిన రెండు డెత్ వారెంట్లపై కోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాటియాలా కోర్టు తాజాగా కొత్త డెత్ వారెంట్లు జారీ చేసింది. మార్చి 3న ఉదయం 6 గంటలకు ముకేశ్ కుమార్, పవన్ గుప్తా, వినయ్ శర్మ, అక్షయ్ కుమార్‌ను ఒకేసారి ఉరితీయనున్నారు. ఈ మేరకు పాటియాలా హౌస్ కోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. నిరేయు దోషులకు డెత్ వారెంట్లు జారీ చేయడం ఇది మూడోసారి. దోషులకు న్యాయపరమైన అవకాశాలు పెండింగ్‌లో ఉన్నందున గతంలో జారీ అయిన రెండు డెత్ వారెంట్లపై కోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కొత్త డెత్ వారెంట్ జారీ చేసింది పాటియాలా కోర్టు.

2012 డిసెంబర్ 16న అర్ధరాత్రి సమయంలో 23 ఏళ్ల పారామెడికల్ విద్యార్థినిపై దక్షిణ ఢిల్లీలో ప్రాంతంలో గ్యాంగ్ రేప్ జరిగింది. కదులుతున్న బస్సులో ఆరుగురు వ్యక్తులు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. బాధితురాలి మర్మాంగాల్లోకి పదునైన వస్తువులను జొప్పించడంతో తీవ్రగాయాలపాలైంది. డిసెంబర్ 29న సింగపూర్‌లోని ఎలిజబెత్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ కన్నుమూసింది. ఈ కేసులో ఆరుగురు నిందితులంతా దోషులుగా తేలారు. దోషుల్లో ఒకరైన రామ్ సింగ్ తీహార్ జైల్లోనే ఆత్మహత్య చేసుకోగా.. దోషిగా తేలిన మైనర్‌కు మూడేళ్ల జైలు శిక్ష విధించారు. మిగిలిన నలుగురికి మరణశిక్ష విధించారు. తాజాగా డెత్ వారెంట్లు జారీకాగా.. మార్చి 3న తీహార్ జైల్లో ఉరితీయనున్నారు. ఈ కేసులో నలుగురు దోషులకూ ఒకేసారి ఉరిశిక్ష వెయ్యాలనే రూల్ ఉంది. ఈ రూల్‌ని అడ్డం పెట్టుకొని దోషులు ఒకరి తర్వాత ఒకరుగా రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్ పెట్టుకుంటున్నారు. ఇప్పటికే ముకేశ్ కుమార్, వినయ్ శర్మ, అక్షయ్ కుమార్ అన్ని న్యాయపరమైన అవకాశాలను వినియోగించుకున్నారు. పవన్ గుప్తా మాత్రం ఎలాంటి రివ్యూ, క్యురేటివ్, క్షమాభిక్ష పిటిషన్లు వేయలేదు.













రాజధాని ప్రాంతం రాయపూడి, వెలగపూడి, మందడం, తుళ్ళూరు, పెద్దపరిమి తదితర ప్రాంతాల్లో మూడు రాజధానులు వద్దని అమరావతిలోనే పరిపాలనా రాజధాని, శాసన రాజధాని, న్యాయ రాజధాని ఉండాలని నిరసన దీక్షలు చేస్తున్న రాజధాని అమరావతి ప్రాంత రైతులు (పై చిత్రంలో రాయపూడి, అడ్డరోడ్డు రైతులు)

# 'దంగల్' బాలికలు

**సినిమాలు కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాయనడానికి ఈ బాలలే ఉదాహరణ. అమీర్‌ఖాన్ నటించిన దంగల్ సినిమా స్ఫూర్తితో విశాఖ గిరిజన పాఠశాల బాలికలు రెజ్లింగ్‌లో సత్తా చాటుకుంటున్నారు.**

"అమ్మాయిలకు రెజ్లింగ్ ఎందుకు? పెళ్లి అయిన తరువాత చాలా ఇబ్బందులు వస్తాయి అని చాలా మంది నిరుత్సాహపరిచారు. కానీ, మేము వాళ్ల మాటలు వినలేదు. మాకు పెళ్లి కంటే లక్ష్యమే ముఖ్యం. ఇప్పుడు రోజులు బాగోలేవు. అమ్మాయిలు బయటకు వస్తే కామెంట్స్ చేస్తున్నారు. దాడులు చేస్తున్నారు. అలాంటి వారికి పంచ్‌లతో సమాధానం చెబుతాం" అని అంటున్నారు ఈ అమ్మాయిలు.'నాన్న కూలీకి వెళ్తారు. ఉద్యోగం తెచ్చుకోవాలమ్మా అని నాకు పదే పదే చెప్తారు. నేను బాగా చదువుకుంటా. అలాగే ఆటలూ ఆడతా. ఉద్యోగం తెచ్చుకుంటా" అంటూ ఎంతో ఆత్మ విశ్వాసంతో చెప్పింది పదోతరగతి అమ్మాయి కొండమ్మ. ఈ పదో తరగతి అమ్మాయి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదుకుంటూనే, రెజ్లింగ్‌లో జాతీయ స్థాయి క్రీడాకారిణి అయింది. సాధనతో వారు జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారు. విశాఖ జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో ఉన్న కేంద్రీకృత ఆశ్రమోన్నత పాఠశాలలో పాడేరు ఐటీడీఏ అధ్వర్యంలో రెజ్లింగ్ శిక్షణా కేంద్రం ఉంది. దాదాపు 30 మంది విద్యార్థులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు.

ఇటీవల జరిగిన జాతీయ స్థాయి స్కూల్ రెజ్లింగ్ పోటీలలో కొయ్యూరు శిక్షణ కేంద్రం నుంచి 15 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఒకరు కాంస్య పతకం సాధించారు. ఇక రాష్ట్ర స్థాయిలో అయితే ఛాంపియన్‌షిప్పే గెల్చుకున్నారు. విశాఖ ఏజన్సీ గిరిజనులలో శారీరక బలం ఎక్కువగా ఉంటుంది. రోజులో ఎన్నో గంటల సమయం రకరకాల నేలలపై, ఎత్తులపై నడుస్తూ ఉంటారు. కొయ్యూరు ఆశ్రమ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు (పీఈటీ) నూకరాజు స్వయంగా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు. ఆయనకు కుస్తీ విద్యలోనూ ప్రవేశం ఉంది. దీంతో పిల్లలచేత కుస్తీ ప్రాక్టీస్ చేయించేవారు. ఒక రోజు ఆ పాఠశాల సందర్శనకు వచ్చిన అప్పటి పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రదీప్ పఠాన్ శెట్టి... గిరిజన విద్యార్థులు కుస్తీ పట్టడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, అందుకు అవసరమైన పరికరాలు లాంటివి సమకూర్చుకోవడానికి నిధులు మంజూరు చేశారు. దీంతో 15 మందితో తొలి బ్యాచ్ ప్రారంభమైంది.అకాడమీకి అవసరమైన క్రీడా సామగ్రి రూ.3.50 లక్షలతో మ్యాట్‌లు, ఇతర క్రీడా పరికరాలు, క్రీడాకారులకు జెర్సీలు, షూలు తీసుకొచ్చారు. ఆ తర్వాత ప్రస్తుతం ఐటీడీఏ అధికారి బాలాజీ రూ.4.50 లక్షలు మంజూరు చేయడంతో అధునాతన జిమ్‌ను ఏర్పాటు చేశారు.

గిరిజనులలో శారీరక బలం ఎక్కువగా ఉంటుంది. రోజులో ఎన్నో గంటల సమయం రకరకాల నేలలపై, ఎత్తులపై నడుస్తూ ఉంటారు. కొయ్యూరు ఆశ్రమ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు (పీఈటీ) నూకరాజు స్వయంగా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు. ఆయనకు కుస్తీ విద్యలోనూ ప్రవేశం ఉంది. దీంతో పిల్లలచేత కుస్తీ ప్రాక్టీస్ చేయించేవారు. కోచ్ నూకరాజు ఆధ్వర్యంలో మండల స్థాయిలో పోటీలు పెట్టి విద్యార్థులను ఎంపిక చేశారు. అలా ఈ ఆటకు, శిక్షణకు ప్రాధాన్యం పెరిగింది. ఇప్పుడు ఇక్కడ 30 మంది ఉన్నారు.2018లో ఈ అకాడమీ నుంచి నేషనల్ స్కూల్ గేమ్స్‌లో 9 మంది పాల్గొనగా, 2019లో 15 మంది వెళ్లారు. వీరు 25కి పైగా పతకాలు సాధించి స్టేట్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్నారు.

2019 నవంబర్‌లో ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో జరిగిన పోటీలలో కొయ్యూరు అకాడమీ నుంచి 15 మంది పాల్గొన్నారు. అండర్ 44 కేజీల విభాగంలో వంతల మహేష్ అనే విద్యార్థి జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించాడు. అండర్ 17 విభాగంలో ఒక బాలిక జిల్లో మహేశ్వరి సెమీస్ వరకూ వెళ్లింది.



"నేను ముంచంగిపుట్టులో చదువుకుంటున్నప్పుడు పేపర్‌లో దంగల్ సినిమాకు సంబంధించిన ప్రకటనను నా ఫ్రెండ్ నాకు చూపించింది. అప్పటి దాకా రెజ్లింగ్ అంటే ఏంటో కూడా నాకు తెలియదు. కొడుకులు లేని కారణంగా వాళ్ల నాన్న తమ కూతుళ్లను రెజ్లర్లుగా మార్చారు. వాళ్లను చూసిన తర్వాత నాకు కూడా అలా అవ్వాలని అనిపించింది. విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో బంగారు పతకం సాధించాను. అనంతరం హరియాణాలో జరిగిన జాతీయ స్థాయి పోటీలో సెమీఫైనల్ దాకా వెళ్లాను. గతంలో ఇతరులతో మాట్లాడటానికే భయం వేసేది. కానీ, ఇప్పుడు చాలా ధైర్యంగా ముందుకు వెళ్తున్నాను. ఒకప్పుడు బయటకు వెళ్లాలంటే భయపడేదాన్ని. రెజ్లింగ్ వల్ల ఆ భయం పోయింది. మిగతా ఆడపిల్లలు కూడా రెజ్లింగ్ నేర్చుకోవాలని మా టీచర్ సలహా ఇస్తున్నారు. వారు బయట ఎలా ధైర్యంగా వెళుతున్నారో మీరు కూడా అలా వెళ్లగలగాలి అని చెబుతోంది మహేశ్వరి.

**అంతర్జాతీయ స్థాయికి వెళ్లాలి**

"ముంచంగిపుట్టు మండలం లుక్కూరు మా సొంతూరు. రెజ్లింగ్ ఎలా ఉంటుందో కూడా మాకు తెలియదు. గీతా, బబిత గురించి పేపర్‌లో చదివాక రెజ్లింగ్ మీద ఆసక్తి పెరిగింది. అయినా మాకు కోచింగ్ ఎవరిస్తారు? అనుకున్నాం.పెదబయలులో జరిగిన సెలక్షన్‌లో జిల్లా స్థాయి పోటీకి ఎంపికయ్యాం. ఇక్కడ కోచింగ్‌కు రాగానే ఏడుపు వచ్చింది. అన్నయ్య వాళ్లు మట్టిలో ఆడుతుంటే నాకు కూడా ఉత్సాహం వచ్చింది. రెండు సార్లు ఆడితే భయం పోయింది. మేము కూడా బాగా ఆడాలి. అంతర్జాతీయ స్థాయిలో అడాలన్నది నా కోరిక. రెండుసార్లు రాష్ట్ర స్థాయిలో పతకం గెలిచాను. 2018 నవంబర్‌లో హరియాణాలో జరిగిన జాతీయ స్థాయి స్కూల్ రెజ్లింగ్, 2019లో ఢిల్లీలో జరిగిన నేషనల్ స్కూల్ గేమ్స్‌లోనూ ఆడాను. 2018లో తొలి రౌండ్‌లోనే ఓడిపోయాను. దాంతో చాలా ఏడ్చాను. మా సార్ ధైర్యం చెప్పారు. 2019లో మాత్రం బెస్ట్ 8లో ఒకరిగా నిలిచాను. రెజ్లింగ్‌లో ఆహార నియమాలు చాలా కీలకం. ఈ విషయాన్ని గుర్తించిన ఐటీడీఏ పీవో బాలాజీ క్రీడాకారులకు ఉదయం గుడ్లు, పాలు, కార్న్ ఫ్లేక్స్, అంబలి, వారానికి నాలుగు సార్లు చికెన్ పెడుతున్నారు.క్రీడాకారులు ఉదయం 2 గంటలు, సాయంత్రం 2 గంటలు ప్రాక్టీస్ చేయాలి. ఆశ్రమ పాఠశాల కావడంతో క్రీడాకారులకు వసతి సదుపాయం కూడా కల్పించారు.రాష్ట్ర స్టాయిలో కాంస్యం సాధించేందుకే మొదట్లో ఇబ్బంది పడేవాళ్లు. కానీ, ఇప్పుడు 15 బంగారు పతకాలతో ఓవరాల్ ఛాంపియన్స్ అయ్యారు. జాతీయ స్థాయిలో పతకాలు తెస్తున్నారు. దీంతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం చాలా పెరిగింది. అమ్మాయిలు కూడా ఒంటరిగా పోటీలకు వెళ్తున్నారు" అంటూ తమ విజయ యాత్ర గురించి వివరించారు కోచ్ అంబటి నూకరాజు.

**– షేక్ హుస్సేనా**

# 23న జాదూగర్ ఆనంద్‌కు స్వర్ణ పుష్పాభిషేకం



**రాజధాని వార్తలు, విశాఖ :** ప్రపంచ ప్రఖ్యాత భారతీయ మెజీషియన్ జూదూగర్ ఆనంద్ ఇండియన్ మ్యాజిక్ అకాడెమి (ఐఎంఏ) ప్రతిష్టాత్మక స్వర్ణ పుష్పాభిషేకం, జీవన సాఫల్య పురస్కారం– 2020కి ఎంపికయ్యారు. మధ్యప్రదేశ్ (జబల్‌పూర్)కు చెందిన జాదూగర్ ఆనంద్‌కు ఈ పురస్కారంతోపాటు ఆనాటి అతిథుల చేతుల మీదుగా ఘన సన్మానం చేస్తారు.

ఏటా ఫిబ్రవరి 23న ప్రపంచ ఇంద్రజాల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఇండియన్ మ్యాజిక్ అకాడెమి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆస్కార్ ఆఫ్ మ్యాజిక్ అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఎస్. రెడ్డి సారధ్యంలో వైవిధ్యంగా నిర్వహించే ప్రతిష్టాత్మక వేడుక ఈ ఏడాది విశాఖకళాభారతి వేదిక కానుంది. ఇండియన్ మ్యాజిక్ అవార్డ్స్ నైట్ పేరిట నిర్వహించే ఈ పురస్కారాలకు దేశం నలు చెరగుల నుంచి ఒక్కో రాష్ట్రానికి తలమానికమైన ఒక్కో ఇంద్రజాల/ మహేంద్ర జాల ప్రతినిధి చొప్పున జాతీయ స్థాయి మ్యాజిక్ ఉత్సవం విశాఖలో నిర్వహించడం ఇదే ప్రథమం. ఈ ఉత్సవానికి ఇండియన్ బ్రదర్‌హుడ్ ఆఫ్ మ్యాజిక్ (ఐబీఎం) న్యూఢిల్లీ అధ్యక్షుడు అశోక్ కర్బందా ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారు. దేశం నలుచెరగుల నుంచి ఏర్చికూర్చిన ప్రముఖ మెజీషియన్లు పాల్గొని తమ ప్రతిభాపాటవాలు ప్రదర్శించడంతో పాటు ఐఎంఏ ఎక్స్ లెన్స్ అవార్డు–2020 స్వీకరిస్తారని ఐఎంఎ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రఖ్యాత ఇల్యూజనిస్ట్ డాక్టర్ బి.ఎస్.రెడ్డి తెలిపారు. తాము ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి విశాఖ చరిత్రలో న భూతో–న భవిష్యతి అనే రీతిలో జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రేక్షకులు ఉచితంగా తిలకించే అవకాశం కల్పించామన్నారు.

**– కె.రామ అచ్యుత్**


**LET US CARE for YOUR PROPERTY IN VISAKHAPATNAM**

Experienced group of property management professionals are now seeking new clients. Forget all the hassle with tenants and just think of getting a Stable Income. We want to take your property on Lease. We will do the maintenance, sub-leasing, and regular upkeep of your property. Be assured that your property is in Good hands.

**We have 2 options for property owners**

▸.You can lease it out to US on a long term basis for 2 to 3 years.

▸. Or we will manage the property for you and take care of all the administration.

You chose your level of involvement and which option you would like to go with. We are dedicated property management, property investment professionals with over 10 years of experience.

**We manage**

▸ Residential homes and apartments.

▸ Your property will earn you a regular stable income

▸ As part of our agreement you will have to agree with sub-leasing the property

Please send your email and contact number, we will call you

**Feel free to talk to us**

**Ph (Bose): 94406 62699**

**Email: rajadhanivartalu@gmail.com**


# చైనా ఘనత

**ఎనిమిది రోజుల్లో వెయ్యిపడకల ఆసుపత్రి**

కోవిడ్ (కరోన) వైరస్ బాధితుల చికిత్స కోసం చైనాలోని వుహాన్‌లో 8 రోజుల్లో 1000 పడకల ఆస్పత్రిని నిర్మించి చైనా ప్రపంచాన్ని అబ్బుర పరిచింది.

లీషెన్షాన్‌లో నిర్మిస్తున్న మరో హాస్పిటల్ కూడా త్వరలో పూర్తికానుంది. 25000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణమైన హైషెన్షాన్ హాస్పటల్‌ను జనవరి 24న నిర్మాణాన్ని ప్రారంభించారు. కొలతల ప్రకారం ముందుగా సిద్ధం చేసుకున్న (ప్రి కాస్టింగ్) దిమ్మలతో వీటిని వేగవంతంగా నిర్మించారు. ఇందుకోసం దేశంలోని ప్రావీణ్యం ఉన్న ఇంజనీర్లను పిలిపించారు. చైనా సైన్యానికి చెందిన 1400మంది వైద్య సిబ్బంది దీని నిర్వహణా బాధ్యతను పర్యవేక్షిస్తారని వారికి ఇన్‌ఫెక్షన్ల కారణంగా వచ్చే వ్యాధుల చికిత్సలో అనుభవం ఉందని స్థానిక టీవీ తెలిపింది. ఇప్పటివరకూ దాదాపు 22 దేశాల్లో 100కు పైగా కేసులు నమోదయ్యాయి.ప్రపంచవ్యాప్తంగా కరోనావైరస్ కేసుల సంఖ్య, సార్స్ మహమ్మారి కేసులను మించిపోయింది. 2003లో వచ్చిన సార్స్ 20 దేశాలకు పైగా వ్యాపించింది. కానీ కరోనావైరస్ వల్ల మరణాల రేటు మాత్రం చాలా తక్కువగా ఉంది. ఇది అంత ప్రాణాంతకం కాదని చెబుతున్నారు. చైనాతో పాటు ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనావైరస్ కారణంగా ఇప్పటికే చైనాలో రెండువేల మంది మరణించారు. 17000 మంది వ్యాధికి గురయ్యారు. ఈ రాష్ట్రంలో ఉన్న హాస్పటళ్లలో ప్రస్తుతం సిబ్బంది కొరతతో పాటు, సామర్థ్యానికి మించిన రోగుల





తాకిడి నెలకొంది. మరోవైపు కరోనావైరస్ బాధితులు రోజురోజుకీ పెరుగుతున్నారు. హాస్పటళ్లలో పనిచేసే కొందరు సిబ్బంది కనీసం బాత్ రూమ్‌కి వెళ్లే సమయం కూడా లేకపోవడంతో నేపీలు ధరించి పనిచేస్తున్నారని వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. ఆస్పత్రుల్లో మందులు, ఇతర సామగ్రికి కూడా లోటు ఏర్పడింది. "వైద్య సామగ్రి సరిపడా అందుబాటులో లేదు, దయచేసి హెల్ప్ చేయండి" అని వుహాన్ పిల్లల ఆస్పత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆస్పత్రుల బయట పొడవైన క్యూలు ఉండటం సోషల్ మీడియాలో వస్తున్న వీడియోల్లో కనిపిస్తోంది. హుబే ప్రావిన్సులో శనివారం నాడు మరో 45 మరణాలు సంభవించాయని అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా 2590 మందికి కొత్తగా వ్యాధి నిర్ధారించారు. అయితే అధికారిక లెక్కల కన్నా వాస్తవంగా బాధితులు ఇంకా ఎక్కువగానే ఉంటారని యూనివర్సిటీ ఆఫ్ హాంకాంగ్ అంచనా వేసింది. వైరస్‌కు కేంద్ర బిందువుగా మారిన వుహాన్‌లో 75000కు పైగా బాధితులు ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు.వైరస్ నివారణ, చికిత్సలకోసం 170 బిలియన్ డాలర్లను దీనికోసం వెచ్చించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.వుహాన్ సహా మిగతా ప్రధాన నగరాల్లో లాక్‌డౌన్ ఉంది. దేశవ్యాప్తంగా ప్రాధాన్యం లేని వ్యాపారాలను మూసివేశారు. ప్రయాణాలపై ఉన్న నిషేధం గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారులు కొన్ని సలహాలు ఇస్తున్నారు. 'ప్రయాణాలపై నిషేధం వల్ల అది సమాచారం పంచుకోవడాన్ని, మందుల సరఫరాను అడ్డుకుని మంచి కంటే చెడే ఎక్కువ చేస్తుంది. ఆర్థిక వ్యవస్థకు ముప్పు తెస్తుంది' అని డబ్ల్యుహెచ్ఓ అధికారి వెల్లడించారు. అధికారిక సరిహద్దుల్లో స్క్రీనింగ్ ఏర్పాటు చేయాలని డబ్ల్యుహెచ్ఓ సూచించింది. సరిహద్దులను మూసేయడం వల్ల ప్రయాణికులు అనధికారికంగా దేశాల్లోకి ప్రవేశిస్తే, వైరస్ మరింత వేగంగా వ్యాపిస్తుందని హెచ్చరించింది. గత మూడు రోజులుగా మృతుల సంఖ్య జరిగిందని చైనా ప్రభుత్వం తెలిపింది.

**– ఖాన్**



**నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్య వైశ్య సంఘం అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన కుప్పం ప్రసాద్‌కు రాజధాని వార్తలు ప్రత్యేక సంచికను బహుకరించి అభినందిస్తున్న ఎడిటర్ హుస్సేన్ ఖాన్, సీనియర్ జర్నలిస్ట్ బొమ్మారెడ్డి**


## రాజధాని క్లాసిఫైడ్స్

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

మందడం
ఎస్.ఆర్.కె.గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ :90329 58580

చినకాకాని
ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

ఐనవోలు
విఐటీ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

నూతక్కి
కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్ట్
నూతక్కి, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

మంగళగిరి,
అరుణోదయ హెచ్.పి. గ్యాస్ఏజన్సీ హుస్సేన్ కట్ట వద్ద, 9848111905

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
ఫోన్:7893187172

విజయవాడ
న్యూఫేస్ క్లీనిక్
డా॥మెహబూబ్
ఫోన్ : 9849122788

**సాగర్ బోర్ వెల్స్**
సరసమైన ధరలకు మీరు మేచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీర్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రొ॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683, 9652246869

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

రాయపూడి
2 బెడ్ రూం ఆపార్‌మెంట్ అద్దెకు కలదు. కార్ పార్కింగ్ ఉంది.
ఫోన్ :9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ఈ ప్రకటనల లావాదేవిలతో వార్తా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
– మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి
9440662699



# సర్వ మానవాళికి దివ్య ఖురాన్ మార్గదర్శి





**రాజధాని వార్తలు, విజయవాడ :** సర్వ మానవాళికి దివ్య ఖురాన్ మార్గదర్శి అని, అభ్యసించిన వారు మంచి జీవన విధానం అలవర్చుకుంటారని ఆటోమొబైల్ టెక్నిషీయన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజనాల వెంకటరమణారావు అన్నారు. ఆటోనగర్‌లోని ఏటీఏ హాల్‌లో, యునైటెడ్ ఫోరం ఫరం ఖురానిక్ స్టడీస్ (యూఎఫ్‌క్యూఎస్) ఆధ్వర్యంలో 7వ రాష్ట్రస్థాయి బాలబాలికల ఖురాన్ కంఠస్థ ప్రతిభ ఫైనల్స్ పోటీలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన రాజనాల మాట్లాడుతూ విద్యార్థి దశలోనే దైవగ్రంథాలపై అవగాహన కల్పించటం అభినందనీయమన్నారు. 13 జిల్లాల నుంచి 88 మంది హాజరయ్యారు. ఏ విభాగంలో హసన్ అబ్దుల్లా బీ విభాగం ఆఫ్షిన్, సీ విభాగంలో ఎండి జిషాన్ అహ్మద్, డీ విభాగంలో ఎస్‌కె మారియా, ఈ విభాగంలో ఎస్‌కె రుషద అఫీఫా, ఎఫ్ విభాగంలో రమణ కుసుమ ప్రథమ బహుమతులును సాధించారు. వీరికి అతిథుల చేతుల మీదుగా నగదు మొమెంటో, సర్టిఫికెట్, దివ్య ఖురాన్ గ్రంథంను బహుమతిగా అందజేశారు.

**– ఎస్‌కె ఇమ్రాన్**

# అర్హులకు పెన్షన్ ఇవ్వాలి



**రాజధాని వార్తలు, మంగళగిరి :** మున్సిపల్ కార్యాలయంలో పెన్షన్ల పై జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే వార్డుల వారీగా పెన్షన్ల రద్దుకు గల కారణాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే అర్హులకు అన్యాయం జరగదని వెల్లడి సాంకేతిక సమస్యల ను పరిష్కరించి,అర్హులకు పెన్షన్లు ఇవ్వాలని గుర్తు చేసిన ఆర్కే



**ప్రముఖ సినీ నటి, వైసీపీ మహిళా నేత జయసుధ సోమవారం మాజీ సీఎం చంద్రబాబును ఆయన నివాసంలోనే కలిసి కుమారుడు వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. తప్పకుండా పెళ్లికి రావాలని ఆహ్వానించారు. జయసుధ వెంట ఆమె సోదరి సుభాషిణి కూడా ఉన్నారు.**

